తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
శనివారం
18 జనవరి 2025
పేజీలు : 08

# క్షేత్రస్థాయిలో పకడ్బందీగా సర్వే నిర్వహించాలి

## కలెక్టర్ ఇలా త్రిపాఠి



**కనగల్లు కొండమల్లేపల్లి, జనవరి 17 జనంసాక్షి** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ప్రజాసంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందే విధంగా క్షేత్రస్థాయిలో పర్యటించి పకడ్బందీగా సర్వేను చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు.శుక్రవారం మండల కేంద్రంలోని గుమ్మడపల్లి గ్రామంలో సందర్శించి, సర్వే బృందాల పనితీరును తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ప్రభుత్వం అందించేందుకు సర్వేను చేపట్టిందన్నారు.సర్వే కోసం నియమించిన బృందంలోని సిబ్బంది అందరూ వచ్చారా లేదా అని ఆమె పరిశీలించారు.సర్వేలో తప్పులు లేకుండా బాధ్యతతో పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి లబ్ధిదారుని వివరాలను జాగ్రత్తగా పరిశీలించి, అవసరమైన డేటాను సక్రమంగా నమోదు చేయాలంటూ అధికారులను ఆదేశించారు.రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తుల జాబితా ఆధారంగా దరఖాస్తుదారుల ఆదాయం, ఆర్థిక పరిస్థితి, కుటుంబ వివరాలు, తదితర అన్ని విషయాలను పరిగణలోకి తీసుకొని అర్హులను రేషన్ కార్డులకు ఎంపిక చేయాలని జాబితాను గ్రామసభలో ఆమోదం తీసుకుని పంపించాలని ఆదేశించారు ఎట్టి పరిస్థితులలో అనర్హులు రేషన్ కార్డులకు ఎంపిక కావద్దని ఆమె తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం క్షేత్రస్థాయిలో పరిశీలన పూర్తి చేయాలని జనవరి 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలలో అర్హుల జాబితాను చదివి వినిపించి ఆమోదం తీసుకొని పంపించాలని చెప్పారు.అనంతరం సర్వే బృందాలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని తగిన సూచనలు చేశారు.వారివెంట దేవరకొండ ఆర్డిఓ వై.రమణారెడ్డి, ఎంపిడిఓ బాలరాజు రెడ్డి, ఆర్ఐ శ్రీనివాస్, పంచాయతీ సెక్రటరీ శ్రవణ్ కుమార్ తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

## సోలార్ ద్వారా రెండు పంటలు పండించుకోవడం సంతోషకరం

### భద్రాచలం ఐటిడిఎ పిఓ రాహుల్



పాల్వంచ, జనవరి 17 (జనంసాక్షి) : ఏజెన్సీ గిరిజన గ్రామాలలో కరెంట్ సౌకర్యం లేని పంట భూములలో బోర్వెల్ వేసుకొని ప్రత్యామ్నాయంగా సోలార్ ద్వారా విద్యుత్ సౌకర్యం కల్పించుకొని సంవత్సరానికి రెండు పంటలు పండించుకొని జీవనోపాధి పెంపొందించుకోవడం చాలా సంతోషించదగ్గ విషయమని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు. శుక్రవారం పాల్వంచ మండలం బంగారుచలక గ్రామంలోని రైతులు కరెంటు సౌకర్యం లేకపోవడం వలన సోలార్ ద్వారా బోర్వెల్ పంపు సెట్లకు విద్యుత్ సౌకర్యం కల్పించుకొని పంటలు పండిస్తున్న వారి పంట పొలాలను పిఓ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరెంటు సౌకర్యం లేక చాలామంది రైతులు వర్షాధార పంటలపై ఆధారపడి పంటలు పండించు మిగతా 2లో..

## మైనారిటీ గురుకులంలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

### పాఠశాల ప్రిన్సిపల్ రెహానా



**హుజూర్ నగర్, జనవరి 17 (జనంసాక్షి):** పట్టణంలోని బాలికల మైనారిటీ గురుకులంలో ఐదవ తరగతి చదువు టకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ రెహానా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ ఆధ్వర్యంలో తెలంగాణ మైనార్టీ మిగతా 2లో..

## పత్రికలు ఎల్లప్పుడూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేయాలి

### నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన ఎస్సై ప్రవీణ్ కుమార్



**మునగాల, జనవరి 17(జనంసాక్షి):** జనంసాక్షి పత్రిక అన్ని రంగాల్లో ముందుండి ప్రజల సమస్యలను వెలికి తీయడంతో పాటు రాజకీయ పార్టీల సర్వేలలో నిజానిజాలు వెలికితీసే విషయంలో జనంసాక్షి పత్రిక ముందుందని అన్నారు. జనంసాక్షి ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై బి. ప్రవీణ్ కుమార్ శుక్రవారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పత్రికలు ఎల్లప్పుడూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో జనంసాక్షి పత్రికకు మరింత పేరు ప్రఖ్యాతులు దక్కుతాయని అన్నారు. మండల ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారులు, సీనియర్ పాత్రికేయులు జి ఎస్ రెడ్డి మాట్లాడుతూ, గతంలో జరిగిన ఉప ఎన్నికలు, అసెంబ్లీ ఎన్నికల సర్వేలో జనంసాక్షి చేసిన సర్వే ఆధారంగానే ఫలితాలు వచ్చాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై శ్రీనివాసరెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు సంపెట రవి గౌడ్, మండల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు, జనంసాక్షి దినపత్రిక విలేఖరి జె సామ్యూల్, మండల్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఎస్.కె దస్తగిరి, మండల్ ప్రెస్ క్లబ్ సభ్యులు ఎస్. సతీష్, పోలీసులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా సర్వే నిర్వహించాలి

- లబ్ధిదారుల ఎంపికకు జరుగుతున్న సర్వేను కలెక్టర్ ఆకస్మిక పరిశీలన
- జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవార్



హుజూర్ నగర్, జనవరి 17 (జనంసాక్షి): అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేటట్లుగా బాధ్యతగా, పారదర్శకంగా సర్వే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవార్, అధికారులను ఆదేశించారు. శుక్రవారం మఠంపల్లి మండలంలోని పెదవీడు, చౌటపల్లి గ్రామాలలో జరుగుతున్న సర్వేను ఆకస్మికంగా పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన ఆహర భద్రత కార్డులు, ఇందిర ఇండ్లు, లబ్ధిదారుల ఎంపికకు జరుగుతున్న సర్వేను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. దీనిలో భాగంగా పెదవీడు, చౌటపల్లి గ్రామాలలో రైతు భరోసా పథకంలో భాగంగా రైతులకు సంబంధించిన పట్టా భూములను, అసైన్డ్ స్థలాలను పరిశీలించారు. పెదవీడులోని 252, 253, 540 సర్వే నెంబర్లలో ఉన్న మైనింగ్ లీస్ ఏరియా అలాగే విశ్వంబరా సిమెంట్ భూములను కలెక్టర్ పరిశీలించారు. 252, 253 సర్వే నంబర్లో ఉన్న రైతులు వ్యవసాయం చేసుకుంటున్న భూములను అలాగే వ్యవసాయం చేయని భూములను కలెక్టర్ పరిశీలించారు. చౌటపల్లి లోని 875 సర్వే నెంబర్లు లావుణి పట్టా భూములను కలెక్టర్ పరిశీలించారు. సర్వేనెంబర్ 540 వ్యవసాయ, వ్యవసాయేతర భూములను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవార్ మాట్లాడుతూ ప్రతి లబ్ధిదారుల వివరాలను జాగ్రత్తగా పరిశీలించి అవసరమైన డేటాను సక్రమంగా నమోదు చేయాలని అధికారులకు ఆదేశించారు. ఎటువంటి తప్పిదాలు జరగకుండా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు. సర్వేనెంబర్ 252, 253, 540 సర్వే నెంబర్లలో కొంత సాగు చేయని భూమిని గుర్తించినట్లుగా కలెక్టర్ పేర్కొన్నారు. సాగు చేయని భూములు కూడా రైతుబంధు పొందినట్లుగా క్షేత్ర పరిశీలనలో పరిశీలించడమైనదని సర్వే పూర్తి అయిన తదుపరి తగు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ శ్రీనివాసులు, తాసిల్దార్ మంగ, డిప్యూటీ ల్యాండ్ సర్వేయర్ వంశీ, ఏ డి ఏ రవికుమార్, ఏఈఓ రమ్య, మండల సర్వేయర్ సమీర్, అధికారుల సిబ్బంది పాల్గొన్నారు.

# గెలుపు, ఓటమిని క్రీడాకారులు సమానంగా తీసుకోవాలి





**పాల్వంచ, జనవరి 17 (జనంసాక్షి) :**
గెలుపు, ఓటమిని క్రీడాకారులు సమానంగా తీసుకొని క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా క్రీడాకారులకు సూచించారు. పాల్వంచ మండలం కిన్నెరసాని కొమరం భీమ్ యూత్ ఆధ్వర్యంలో ఆశ్రమ పాఠశాల గ్రౌండ్‌లో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ పోటీల్లో మండలం నుండి 20 టీములు పాల్గొనగా హెూరాహెూరి జరిగిన ఫైనల్ పోటీల్లో కిన్నెరసాని - జగన్నాధపురం జట్లు తలపడగా జగన్నాధపురం జట్టు గెలుపొందింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా విన్నర్, రన్నర్‌లకు బహుమతులు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో సాబీర్ పాషా మాట్లాడుతూ కొమరం భీమ్ యువతను అభినందించారు. క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహిస్తే మెరుగైన ఫలితాలు అందుతాయని, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తారని అన్నారు. భద్రాద్రి జిల్లాలో క్రీడాకారులకు కొదువలేదని, వారికి కావాల్సిన సదుపాయాలు, సౌకర్యాలు కల్పించేందుకు స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కృషి చేస్తున్నారని అన్నారు. జిల్లా స్థాయిలో రాణించిన క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలోనూ ప్రతిభ కనబర్చి జిల్లాకు వన్నె తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, సిపిఐ పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబు, సీపీఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, సిపిఐ మండల నాయకులు నిమ్మల రాంబాబు, కొంగర అప్పారావు, ఎస్కె ఖాసిం, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యమకారులకు న్యాయం చేస్తా

## ఎస్కె షాబీర్ పాషా

**పాల్వంచ, జనవరి 17 (జనంసాక్షి) :**
తెలంగాణ ఉద్యమ కారులకు న్యాయం చేస్తామని, వారిని ఆదుకుంటామని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్కె షాబీర్ పాషా పేర్కొన్నారు. శుక్రవారం పాల్వంచలో జై తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సంఘం ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న షాబీర్ పాషా హాజరై మాట్లాడుతూ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చే దిశగా ఎమ్మెల్యే కూనంనేని ప్రయత్నిస్తున్నారని తెలిపారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో అర్హులైన ఉద్యమకారులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం షాబీర్ పాషాను ఉద్యమ కారులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు సయ్యద్ రషీద్, సభ్యులు ఉబ్బన శ్రీను, పెద్దబాబు, ఎస్కె గౌస్, జయరాజు, మహమ్మద్ సద్దాం, రాము, ఆసిఫ్, పఠాన్, అంజద్, చాంద్ పాషా, సోహెల్, ఇబ్రహీం, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సుధా బ్యాంక్ రజతోత్సవ వేడుకలు ప్రారంభం





**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
సూర్యాపేటలో సుధా బ్యాంక్ ప్రారంభించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం సుధా బ్యాంకులో రజతోత్సవ వేడుకలను బ్యాంక్ చైర్మన్ మీలా మహదేవ్, మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్ ప్రారంభించారు. బ్యాంకులోని మినీ ఆడిటోరియంలో జరిగిన వేడుకలలో చైర్మన్ మీలా మహదేవ్ కేక్ కట్ స్వీట్స్ పంపిణీ చేశారు. సూర్యాపేట సర్వీస్ బ్రాంచ్ లో కొత్తగా నిర్మించిన స్ట్రాంగ్ రూమ్ లాకర్లను ప్రారంభించి, మొదటి లాకర్ ను భాగ్యశ్రీ వెంకన్నకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రజతోత్సవ వేడుకలు సందర్భంగా 3 రోజుల పాటు వేడుకలు నిర్వహిస్తునట్లు తెలిపారు. నేడు పుష్య బహుళ పంచమి సందర్భంగా 22వ త్యాగరాజ ఆరాధన ఉత్సవాలు సూర్యాపేటలోని త్రివేణి గార్డెన్స్ లో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్ఆర్ఐ ఆప్త ఫౌండర్ చిమట శ్రీనివాస్ పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంగీత విధ్వంసురాలు డాక్టర్ ద్వారం లక్ష్మిని సన్మానించనున్నట్లు తెలిపారు. పోపూరి పల్లవిచే కర్ణాటక గాత్ర కచేరితో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రజతోత్సవ, త్యాగరాజ ఆరాధన ఉత్సవాల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ వైస్ చైర్మన్ పొనుగోటి నిర్మల డైరెక్టర్లు బొనగిరి భాస్కర్, కక్కిరేని చంద్రశేఖర్, శంకర్ లాల్, ఏపూరి శ్రవణ్ కుమార్, బానావత్ సుజాత, డాక్టర్ మీలా సందీప్, ప్రముఖులు పెద్దిరెడ్డి రాజా, తోట శ్యామ్, గుడిపూడి వెంకటేశ్వరరావు, అప్పం శ్రీనివాసరావు, గాలి శ్రీనివాస్, భాగ్యశ్రీ వెంకన్న, తోట సత్యనారాయణ, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లక్ష్మారెడ్డి, ఫాస్ట్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి, రాచకొండ శ్రీనివాస్, మేనేజర్లు సైదులు, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# సోలార్ ద్వారా రెండు పంటలు పండించుకోవడం సంతోషకరం

## భద్రాచలం ఐటిడిఎ పిఓ రాహుల్

కుంటున్నారని, చాలా గ్రామాలలో గిరిజనుల పంట పొలాలు నీటి సౌకర్యం లేక బీడు భూములుగా మారిపోతున్నాయని అన్నారు. ఈ గ్రామంలోని రైతులు సోలార్ ద్వారా విద్యుత్ సౌకర్యం కల్పించుకొని పంటలు పండించుకోవడం చాలా సంతోషకరమని ఈ సందర్భంగా రైతులను అభినందిస్తూ, ఈ ఆలోచన ఎవరి ద్వారా వచ్చిందని రైతులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం మా గ్రామంలో నీటి సౌకర్యం లేక పంటలు పండించలేక చాలా భూములు బీడు భూములుగా మారిపోయాయని, 2017-18 సంవత్సరంలో రెడ్ కో సంస్థ వారు గిరిజన రైతులకు ప్రత్యేకంగా సలహాలు, సూచనలు ఇచ్చి సోలార్ ద్వారా విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని ముందుకు రావడంతో గ్రామంలోని రైతుల అందరం కలిసి బోర్ వెల్స్ తవ్వించుకున్నామని, ఈ బోర్వెల్స్ కి సోలార్ ద్వారా విద్యుత్ కనెక్షన్ ఇవ్వడంతో సంవత్సరానికి రెండు పంటలు పండించుకుంటున్నామని, దాదాపు 10ఎకరాల వరకు వివిధ రకాల పంటలు సాగు చేసుకుంటున్నామని అన్నారు. సోలార్ తో పాటు మా భూములకు విద్యుత్ సౌకర్యం కల్పిస్తే తప్పనిసరిగా పంటలు విరివిగా పండించుకొని మా భూములు సస్యశ్యామలం అయ్యేలా చూసుకుంటామని రైతులు పీవో కి తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, మైనింగ్ ఏ డి ఈ రమేష్, రెడ్కో జిఎం అజయ్ కుమార్, విద్యుత్ శాఖ ఏఈ రఘురామయ్య, ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, ఏపీవో పవర్, ఏఈ మునీర్, పాషా, ఫారెస్ట్ జాయింట్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ గురుకులంలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

## పాఠశాల ప్రిన్సిపల్ రెహానా

పాఠశాలలు, కళాశాలల్లో అడ్మిషన్ల కోసం 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన అడ్మిషన్ ప్రక్రియ జనవరి 18 వ తేదీన ప్రారంభమవుతుందని తెలిపారు. ఆన్ లైన్ అప్లికేషన్ నమోదుకు ఫిబ్రవరి 28 చివరి తేదీ అని పేర్కొన్నారు. అర్హత గల విద్యార్థులు తమ దరఖాస్తులను వెబ్‌సైట్ %www.tmreistelangana.cgg.gov.in%.లో నమోదు చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు పాఠశాల సెల్ నెంబర్ 7995057973 సంప్రదించాలని తెలిపారు.

# సర్వేను పగడ్బందీగా నిర్వహించాలి: జెడ్పీ సిఇఓ



పాల్వంచ, జనవరి 17 (జనంసాక్షి) :
గ్రామాల్లో జరుగుతున్న సర్వేను సిబ్బంది పగడ్బందీగా నిర్వహించాలని జెడ్పీ సిఇఓ బి నాగలక్ష్మి సూచించారు. శుక్రవారం మండలంలోని పునుకుల గ్రామ పంచాయతీలో రేషన్‌కార్డ్స్ వెరిఫికేషన్, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వెరిఫికేషన్ పనులను జెడ్పీ సిఇఓ పరిశీలించారు. ఎటువంటి తప్పులు దొర్లకుండా లబ్దిదారుల సరైన వివరాలను నమోదు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కె విజయభాస్కర్ రెడ్డి, ఎంపిఓ బి నారాయణ, ఎన్ రాంబాబు, ఎపిఎం బి బాబూరావు, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

**జిల్లా కేంద్రంలో జర్నలిస్ట్ భవన్ నిర్మించాలి**

**టీఎస్ జెఏ ఆధ్వర్యంలో శాంతి దీక్ష**



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించే వరకు తమ ఉద్యమాలను విడతల వారిగా కొనసాగిస్తామని, పోరాటాల పురిటిగడ్డ సూర్యాపేట జిల్లా కేంద్రంలో జర్నలిస్టు భవనం ఏర్పాటు ప్రక్రియ వెంటనే చేపట్టాలని జిల్లా కేంద్రానికి చెందిన పలువురు సీనియర్ జర్నలిస్టులు అన్నారు.తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం వాణిజ్య భవన్ సెంటర్ లో నిర్వహించిన శాంతిదీక్ష కార్యక్రమానికి మద్దతును ఇచ్చి సంఘీభావం ప్రకటించారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో జర్నలిస్టులు కీలక పాత్ర పోషించిన సంగతి పాలకులు మరచిపోవద్దని అన్నారు.ప్రభుత్వానికి ప్రజలకు ఉచితంగా సేవ చేస్తున్న జర్నలిస్టులను విస్మరించి పాలకులు మాత్రం లబ్ది పొందుతున్నారని అన్నారు.జర్నలిస్టులకు కనీస వేతనాలు, కొత్త వారికి అక్రిడిటేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. వర్కింగ్ జర్నలిస్టులందరికి ఎటువంటి ఆంక్షలు లేకుండా ఇంటి స్థలాలు ఇచ్చి, పక్కా ఇల్లు నిర్మాణం చేపట్టి ఇవ్వాలని కోరారు.జర్నలిస్టు భవనాలు లేకపోవడం వలన ప్రస్తుతం జర్నలిస్టులు రోడ్ల మీద గడిపే దయనీయమైన పరిస్థితి దాపురించిందని అన్నారు.అన్ని ప్రైవేటు ఆసుపత్రులలో చెల్లుబాటు అయ్యే విధంగా జర్నలిస్టులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.తాము ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అన్నారు.యూనియన్ లకు అతీతంగా జర్నలిస్టుల సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా పోరాటం చేపడతామని అన్నారు.తమ పిలుపును అందుకుని యూనియన్లకు అతీతంగా వచ్చి శాంతి దీక్షకు మద్దతు ఇచ్చిన జర్నలిస్టులు అందరికి అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కందుకూరి యాదగిరి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు గుండా శ్రీనివాస్ గుప్త, బంటు కృష్ణ, భూపతి రాములు, వేణుమాధవ్, పి.సైదిరెడ్డి, తొలిదశ ఉద్యమకారులు బొమ్మిడి లక్ష్మినారాయణ, బచ్చు పురుషోత్తం, సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, కొండా శ్రీనివాస్, మల్లికార్జున్, పల్లె మణిబాబు,కొండ్లె కృష్ణయ్య, జలగం మల్లేష్, గట్టు అశోక్, శ్రీనివాస్, ఉయ్యాల నర్సయ్య, దేవరగట్ల సతీష్,మామిడి శ్రవణ్, జహీర్, వాసా చంద్రశేఖర్, సోమా సుమన్, పాషా, పడిసిరి వెంకట్, వల్దాస్ శంకర్, అహ్మద్, అసోసియేషన్ రాష్ట్ర నాయకులు మహ్మద్ గౌసుద్దిన్, దుర్గం బాలు, చిరంజీవి, వెంకట్, సాయి కృష్ణ , మధుసూధన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన జిల్లాస్థాయి కబడ్డీ టోర్నమెంట్



అడవిదేవులపల్లి జనవరి 17(జనం సాక్షి) అడవిదేవులపల్లి మండలం కొత్త నందికొండ గ్రామంలో సంక్రాంతి సందర్భంగా భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో ఈనెల 13 నుండి 16 వరకు నిర్వహించిన జిల్లాస్థాయి కబడ్డీ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి తెలంగాణ గిరిజన సంఘం(%+%) జిల్లా నాయకులు రమావత హనుమంతు నాయక్ హాజరయ్యారు. కార్యక్రమంలో పాల్గొని ఫైనల్ లో మొదటి బహుమతి తిరుమలగిరి జట్టు కి , ద్వితీయ బహుమతి కొత్త నందికొండ జట్లకి, మూడవ బహుమతి తాళ్ల వీరప్ప గూడెం జట్టుకి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా హనుమంతు నాయక్ మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా జరిగిన జిల్లాస్థాయి కబడ్డీ టోర్నమెంట్లకు ఐదు మండలాల నుంచి జట్లు పాల్గొన్నాయని, ఈ పోటీలో తిరుమలగిరి జట్టు ప్రథమ స్థానం, కొత్త నందికొండ జట్టు ద్వితీయ స్థానం, మూడో బహుమతి తాళ్ల వీరప్పగూడెం జట్టు సాధించడం అభినందించదగ్గ విషయమని పేర్కొన్నారు. పలువురు క్రీడాకారులు తమ ప్రతిభతో మెడల్స్ రాబట్టు కోవడం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. భగత్ సింగ్ యూత్ అభివృద్ధికి తన వంతు సహాయ సహకా రాలు ఉంటాయని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ రమావత్ ఫకీరా నాయక్, రమావత్ మౌలా నాయక్, రంగనాయక, మోతిలాల్ ,శ్రీను, శివ, మధు, రామ్లు, దత్తు, రమేష్,సుమన్, గణేష్, పవన్ ,చంటి ,శ్రీపాద, పవన్, గణేష్, రమేష్, నాగ ,మణి, శివ ,బాలాజీ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా అమలుకై కొనసాగుతున్న సర్వే

.. కనగల్లు జనవరి 17 (జనం సాక్షి) రైతు భరోసా పథకములు ప్రభుత్వ నిబంధనల మేరకు అర్హుల గుర్తింపు. అనారుల ఏరివేత కోసం రెవెన్యూ. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సర్వే రెండవ రోజు మండలంలోని బుడమర్లపల్లి చర్లగౌరారం హైదలాపురం తురకపల్లి జంగమయ్య గూడెం మంగనపల్లి రెవెన్యూ గ్రామాల లో కొనసాగింది. గ్రామాలలో సాగు భూమి. సాగుకు యోగ్యం కానీ భూముల వివరాలను సేకరించిన నివేదికను మండల స్థాయి అధికారులకు ఇవ్వనున్నట్లు క్షేత్రస్థాయి అధికారులు తెలిపారు. ఈ సర్వే కార్యక్రమంలో ఆర్ ఐ లు మర్రి యాదగిరి. డి సునీత ఏ ఈ ఓ లు ఎం నవీన్ఎన్



విజయలక్ష్మి జే మౌనిక కే అభిలాష్ రెడ్డి జూనియర్ అసిస్టెంట్లు షేక్ లతీఫ్ షేక్ అస్లాం తదితరులున్నారు.

## మర్రిగూడ మండలంలో సాగు భూములు గుర్తించేందుకు ముమ్మరంగా ఫీల్డ్ సర్వే

- సాగు భూములు గుర్తించేందుకు..
- సర్వేకు ప్రత్యేక బృందాల ఏర్పాటు..
- 16 నుంచి 20 వరకు గ్రామాల్లో సర్వే..
- 21 నుంచి 25 వరకు గ్రామ సభల నిర్వహణ..



మర్రిగూడ, డిసెంబర్17,( జనంసాక్షి) రైతు భరోసా కోసం అధికారులు క్షేత్రస్థాయిలో సన్నాహక చర్యలు ప్రారంభించారు. సాగుకు అనుకూల భూములకు మాత్రమే పెట్టుబడి సహాయం అందించాలని ప్రభుత్వం నిర్ణయించడంతో దీనిపై అధికారులు సర్వేకు సిద్ధమయ్యారు. మర్రిగూడ మండలంలో గురువారం, శివన్నగూడెం,లెంకలపల్లి, మర్రిగూడ,యరగండ్లపల్లి, శుక్రవారం తమ్మడపల్లి, వట్టిపల్లి, దామెర భీమనపల్లి , రాంరెడ్డిపల్లి, మేటి చందాపురం గ్రామాలలో ముమ్మరంగా ఫీల్డ్ సర్వే ఈనెల 20 వరకు సర్వే జరుగనుంది. సర్వే అనంతరం సాగుకుయోగ్యం కానీ భూముల వివరాలను గ్రామపంచాయతీలలో లిస్టు ప్రదర్శిస్తారు, 21 నుండి 25 వరకు గ్రామ సభలు నిర్వహించి ఆమోదం తీసుకుంటారు, 26 నుంచి రైతు భరోసా డబ్బులను అర్హులైన రైతలా ఖాతాలో జమ చేస్తారు,ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బక్క శ్రీనివాస్, వ్యవసాయ అధికారి హేమలత, సీనియర్ అసిస్టెంట్ శ్రీను, వ్యవసాయ మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# మందుగుల మరణం ప్రజానాట్యమండలికి తీరని లోటు



చిట్యాల జనవరి 17(జనం సాక్షి) సిపిఎం నాయకులు, ప్రజానాట్యమండలి జిల్లా కళాకారుడు మందుగుల యాదయ్య(47) అనారోగ్యం కారణంగా మరణించటం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి ,సంతాపం వ్యక్తం చేస్తున్నట్లు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ , అవిశెట్టి శంకరయ్య లు అన్నారు. చిట్యాల మండలం నేరడ గ్రామానికి చెందిన యాదయ్య మరణించడం ప్రజానాట్యమండలికి ,పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు.చిన్నప్పటినుండి ఎర్రజెండా అభిమానిగా,డప్పు కళాకారుడిగా పలు నాటికలు, పాటలు పాడుతూ ప్రజల్ని చైతన్యవంతులను చేశారని అన్నారు. పేదల పక్షాన ఎర్రజెండా ఉంటుందని, కమ్యూనిస్టుగా తడవరకు ఉంటానని అనేవారని కొనియాడారు.యాదయ్యకు బార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారని తెలిపారు.ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు.యాదయ్య అంతిమ యాత్ర లో ప్రజా నాట్య మండలి కళాకారుల డప్పు,కోలాట నృత్యాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ,మల్లం మహేష్, సీనియర్ నాయకులు పామను గుళ్ళ అచ్చాలు, సిపిఎం మండల నాయకులు అరూరి శ్రీను, కత్తుల లింగస్వామి, కల్లూరి కుమారస్వామి, కందగట్ల గణేష్, ప్రజా నాట్య మండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి,గంటెపాక శివ,జిట్ట స్వామి, విజయ,వివిధ ప్రజా సంఘాల నాయకులు ఐతరాజు నర్సింహా, పంది నరేష్,మాదరబోయిన వెంకన్న,గ్రామ మాజీ సర్పంచ్ వడ్డేపల్లి ఎల్లయ్య , కల్లూరి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# యువత లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి..

## క్రమశిక్షణ, అంకితభావంతో కృషి చేస్తే ఏ రంగంలోనైనా విజయం ఖాయం

## విద్యా, క్రీడా రంగాల్లో యువతను ప్రోత్సహించడమే నా లక్ష్యం

## యువజన నాయకుడు, సామాజిక కార్యకర్త వల్లంల సంతోష్ యాదవ్

## ఘనంగా ముగిసిన సంక్రాంతి వైపిఎల్ టోర్నమెంట్









మర్రిగూడ (జనంసాక్షి): యువత లక్ష్యాన్ని నిర్దేశించుకుని క్రమశిక్షణ, అంకితభావంతో కృషి చేస్తే విజయం తప్పకుండా దరిచేరుతుందని యువజన నాయకుడు, సామాజిక కార్యకర్త వల్లంల సంతోష్ యాదవ్ అన్నారు. మండలంలోని యరగండ్లపల్లిలో సంక్రాంతి పండుగ సందర్భంగా శ్రీ ముత్యాలమ్మ రియల్ ఎస్టేట్ ఆధ్వర్యంలో వారం రోజుల నుంచి వైపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం ఫైనల్ మ్యాచ్ ముగియడంతో సంతోష్ యాదవ్ విజేతలకు నగదు తో పాటు ట్రోఫీలను అందజేశారు. ప్రథమ బహుమతి కింద శ్రీరామ్ టీమ్ కు రూ.25,000, సాయిశ్వర్ టీమ్ కు రూ. 15,000, అభి టీమ్ కు రూ. 10,000 నగదు తో పాటు ట్రోఫీలను మాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంటు జగదీశ్వర్ తో కలిసి ఆయన అందజేశారు. టోర్నమెంట్ లో పాల్గొన్న మిగతా టీమ్ లకు ప్రోత్సాహక బహుమతులను, ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ప్రత్యేక బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా సంతోష్ యాదవ్ మాట్లాడుతూ యువతను విద్య, క్రీడా రంగాల్లో ప్రోత్సహించేందుకు సిద్ధంగా ఉన్నానని గ్రామంలోని యువతీ యువకులు అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని కోరారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా యువతకు కావలసిన మెటీరియల్ ను అందిస్తానని హామీ ఇచ్చారు. రాజకీయంగా, ఉద్యోగాలపరంగా ఎదిగిన వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. యువతలో స్ఫూర్తిని నింపేందుకు గ్రామంలో ఇటీవల ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన యువతి యువకులను శాలువాతో సన్మానించి మెమోంటోలను అందజేశారు. సంతోష్ యాదవ్ తండ్రికి రోడ్డు ప్రమాదం జరిగినప్పటికీ యువతను నిరుత్సాహపరచకుండా టోర్నమెంటును విజయవంతంగా నిర్వహించినందుకు గాను గ్రామ పెద్దలు సంతోష్ యాదవ్ ను అభినందించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు కుక్కడపు యాదయ్య గౌడ్, డా. రమణ, నాయకులు, ఆర్గనైజర్ లు పాల్గొన్నారు.

## గీత కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశాన్ని విజయవంతం చేయాలి

### గౌడ సంఘం జిల్లా అధ్యక్షులుకప్పల రవికుమార్ గౌడ్(పరిటాల)



రామన్నపేట, జనవరి 17 (జనంసాక్షి): ఈనెల 24 న నిర్వహించే సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశాన్ని విజయవంతం చేయాలని గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు కప్పల రవికుమార్ గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. జిల్లా కమిటీ సమావేశం ఈనెల 24న భువనగిరి శ్రీ రేణుక ఎల్లమ్మ టెంపుల్ పక్కన ఫంక్షన్ హాల్ లో జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాల గౌడ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.

## రాజకీయాలకతీతంగా లయన్స్ విశిష్ట సేవలు




నేరేడుచర్ల (జనంసాక్షి)
రాజకీయాలకుతీతంగా పేద ప్రజల కోసం లయన్స్ క్లబ్ విశిష్ట సేవలు అందిస్తోందని లైన్స్ క్లబ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కె.వి.ప్రసాద్ అన్నారు. శుక్రవారం నేరేడుచర్లలో లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి పరీక్ష కేంద్రాన్ని ప్రారంభించిన. అనంతరం మాట్లాడుతూ లయన్స్ క్లబ్ వంద సంవత్సరాలుగా ప్రపంచంలోని అన్ని దేశాలలో విశిష్ట సేవలు అందిస్తుందని అన్నారు. సేవా భావంతో తమ సమయాన్ని, ధనాన్ని వెచ్చించి పేదలకు సేవ చేస్తున్న లయన్స్ సభ్యులందరూ అభినందనీయులు అన్నారు. నేరేడుచర్ల లయన్స్ క్లబ్ చిన్న పట్టణంలో ఉన్న సేవలలో మాత్రం ముందుందన్నారు. ప్రజలందరికీ కంటి చూపు అందించే లక్ష్యంతో లయన్స్ క్లబ్ ప్రపంచవ్యాప్తంగా సేవలు అందిస్తోందని అందులో భాగంగానే మిర్యాలగూడ, సూర్యాపేట పట్టణంలో సొంత భవనాలతో వేలాదిమందికి కంటి వైద్య సేవలు అందిస్తుందని, అర్హతలను బట్టి పూర్తి ఉచిత ఆపరేషన్లు చేస్తున్నారని పేదలందరూ వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నేరేడుచర్ల లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జీలకర్ర రామస్వామి, అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి, కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, కోశాధికారి యూసుఫ్, పూర్వాధ్యక్షులు కొనతం సీతారాంరెడ్డి, కొనతం శ్రీరామ్ రెడ్డి, సుంకర క్రాంతి కుమార్, కందిబండ శ్రీనివాస్, సభ్యులు రాచకొండ శ్రీనివాస్, వల్లంసెట్ల రమేష్ బాబు, సైదా నాయక్, విశ్వనాథం, వెంకటరెడ్డి, కోటేశ్వరరావు , కర్రీ సూర్యనారాయణ రెడ్డి, ఎడవల్లి సత్యనారాయణ రెడ్డి , ఉప్పల లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగుల వయోపరిమితి పెంపు సమంజసం కాదు..

### టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రాములు



నేరేడుచర్ల (జనంసాక్షి): .ప్రభుత్వ ఉద్యోగుల వయోపరిమితి పెంపు సమంజసం కాదని టీఎస్ యుటిఎఫ్,రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ రాములు అన్నారు. శుక్రవారం టీఎస్ యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయం నేరేడుచర్లలో, పాలకవీడు, నేరేడుచర్ల, గరిడేపల్లి, మండలాల ప్రాంతీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల వయోపరిమితిని పెంచడం సరికాదని,రిటైర్మెంట్ బెనిఫిట్స్ వీలైనంత త్వరగా అందించాలని, ఖాళీగా ఉన్న గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల ఖాళీలను పూరి్తచేయాలని,పెండింగ్ లో ఉన్న నాలుగు డిఏలను వెంటనే విడుదల చేయాలని పిఆర్సి నివేదికను తెప్పించుకొని వెంటనే అమలు పరచాలని, అసంపూర్తిగా ఉన్న ఎపిపీసీ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ అనిల్ కుమార్, జిల్లా కార్యదర్శులు: వీరారెడ్డి, బాల సైదిరెడ్డి,జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ సాంబయ్య,జిల్లా విఓటిటి కన్వీనర్ శ్రీనయ్య, సైదులు నాయక్, వెంకటేశ్వరరావు,రాఘవ రెడ్డి, రామానుజెం, వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు,అక్కయ్య బాబు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు రేషన్ కార్డులు,ఇండ్లు ఇవ్వాలి

### తహసీల్దార్ కు బిజెపి నాయకులు వినతి



నేరేడుచర్ల, జనవరి 17 (జనంసాక్షి) : నేరేడుచర్ల పట్టణ బిజెపి నూతన అధ్యక్షుడుగా ఎన్నికైన కొణతం నాగిరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నేరేడుచర్ల తహసీల్దార్ సైదులును కలిసి పట్టణంలోని అర్హులైన నిరుపేదలకు ఇండ్లు, రేషన్ కార్డులు, ఇళ్లస్థలం లేని నిరుపేదలకు ఇంటి స్థలం మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు. లబ్ధిదారులను ఎంపిక చేయటంలో అధికార పార్టీ జోక్యం లేకుండా చూడాలని వినతి పత్రంలో కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో పట్టణ బిజెపి ఉపాధ్యక్షుడు జూలూరు అశోక్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు తాళ్ల నరేందర్ రెడ్డి, నాయకులు అంబటి నాగేశ్వరావు,రమణ, బూత్ అధ్యక్షుడు శంకర్ రెడ్డి, నాగయ్య,ఎడవల్లి సైదిరెడ్డి, దేవిరెడ్డి నాగిరెడ్డి తదితరులు ఉన్నారు.

# ఉత్కంఠగా యూసఫ్ కప్ సెమీఫైనల్..

## నేడు ఫైనల్లో తలపడనున్న సారపాక, కొత్తగూడెం.




**బూర్గంపహాడ్ జనవరి 17 (జనంసాక్షి)** భద్రాది కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడామైదానంలో మిత్రుడు యూసఫ్ జ్ఞాపకార్థం 17 ఏళ్లుగా నిర్వహిస్తున్న యూసఫ్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు శుక్రవారం సెమీఫైనల్ కు చేరడంతో సెమీఫైనల్ జట్ల మధ్య ఉత్కంఠ పోరు సాగింది. ఉదయం సెమీఫైనల్ మొదటి మ్యాచ్ మణి లెవన్ (సారపాక), గుంటుపల్లి లెవన్ (సారపాక) జట్లు తలపడ్డాయి. మొదట బ్యాటింగ్ కు దిగిన మణి లెవన్ జట్టు 12 ఓవర్లలో 66 పరుగులకు ఆలౌట్ అయింది. సెకండ్ బ్యాటింగ్ కు దిగిన గుంటుపల్లి లెవన్ సారపాక జట్టు 8.1 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి 68 పరుగులు చేసి ఫైనల్లోకి ప్రవేశించింది. జట్టులో 10 బంతుల్లో 24 పరుగులు చేసిన క్రీడా కారుడు సాగర్ మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ సాధించాడు. మధ్యాహ్నం జరిగిన రెండవ సెమీఫైనల్లో ఫరీద్ లెవన్ కొత్తగూడెం, చేజింగ్ లెవన్ పాల్వంచ జట్లు తలపడగా మొదట బ్యాటింగ్ కు దిగిన ఫరీద్ లెవన్ కొత్తగూడెం జట్టు 12 ఓవర్లకు 11.3 ఓవర్లలో 88 పరుగులు చేసి ఆలౌట్ అయింది. తర్వాత బ్యాటింగ్ కు దిగిన చేజింగ్ లెవన్ పాల్వంచ జట్టు 11.5 ఓవర్లలో 83 పరుగులకే ఆలట్ అయి ఓటమిపాలైంది. ఐదు పరుగుల తేడాతో విజయం సాధించిన ఫరీద్ లెవన్ కొత్తగూడెం జట్టు ఫైనల్ కు చేరుకుంది. బ్యాటింగ్ లో 54 పరుగులు చేసిన కొత్తగూడెం జట్టు ఆటగాడు పండు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ సాధించాడు. అయితే శనివారం గుంటుపల్లి లెవన్ సారపాక, ఫరీద్ లెవన్ కొత్తగూడెం జట్లు ఫైనల్లో తలపడనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ జట్టు క్రీడాకారులకు బ్రిలియంట్ విద్యాసంస్థల అధినేత బీఎన్ఆర్, నిర్వాహకుల చేతులమీదుగా షీల్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సోహెల్ పాషా, బొల్లు రవి, భజన సతీష్, గోనెల నాని, అబ్దుల్ సలీమ్, జక్కం సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# రాముని సేవలో త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి వారు

**భద్రాచలం జనవరి 17 (జనంసాక్షి):**

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని శుక్రవారం శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి వారు దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు ఆలయ అధికారులు అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ముందుగా ధ్వజస్తంభం వద్ద నమస్కరించుకొని అంతరాలయంలోని మూలవరల వద్ద ప్రత్యేక పూజలు జరుపుకున్నారు. అనంతరం స్వామివారి నిత్య కళ్యాణం లో పాల్గొని మాట్లాడారు. అర్చకులు ఆయనకు లక్ష్మీ తాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం చేసి స్వామివారి ప్రసాదాలు, శేష వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆలయ ఏఈఓ శ్రవణ్ కుమార్, ఆస్థాన స్థానాచార్యులు కేఈ స్థల సాయి, సూపరింటెండెంట్ కత్తి శ్రీనివాస్, తదితరులు

# చీమలపాడు రామాలయంలో అన్నదానం

## ముగిసిన అఖండ హరే రామ నామ సప్తాహం



**కారేపల్లి,జనవరి17(జనంసాక్షి) :**

కారేపల్లి మండలం చీమలపాడు కోదండరామాలయంలో ఏడు రోజుల పాటు నిరాటంకంగా నిర్వహిస్తున్న అఖండ హరేరామ నామ సప్తాహం శుక్రవారం ముగిసింది. అఖండ సప్తాహం ముగింపు సందర్భంగా అలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వాహకులు ఏర్పాటు చేశారు. దీనిని మాజీ ఎంపీపీ మాలోత్ శకుంతల మాజీ సర్పంచ్ మాలోత్ కిషోర్ లు ప్రారంభించారు. భజన బృందాన్ని వారు సన్మానించారు. ఈసందర్భంగా మాజీ ఎంపీపీ, సర్పంచ్లు మాట్లాడుతూ ఆధ్యాత్మికతతో మనస్సు ప్రశాంతమవుతుందన్నారు. ఎన్ని పనులు ఉన్నా ఆధ్యాత్మికతకు కొంతసమయం కేటాయించటం ద్వారా మనస్సు తేలికపడుతుందన్నారు. చీమలపాడు కోదండరామాలయం ఆధ్యాత్మిక కేంద్రంగా బాసిల్లాలని భజన బృందం సభ్యులు ఆకాంక్షించారు. తమకు ఏడు రోజులు ఆతిధ్య ఇచ్చి ఆదరించిన గ్రామస్తులకు కృతజ్ఞతలుతెలిపారు.

# మహిళల ఆదాయాన్ని పెంచాలి

## సంఘాల అబివృద్ధి లేకుంటే చర్యలు - డీఆర్డీవో సన్యాసయ్య



**కారేపల్లి, జనవరి 17 (జనంసాక్షి) :** మహిళలు వ్యాపారాలు చేసి ఆదాయాన్ని పెంచుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సన్యాసయ్య అన్నారు. శుక్రవారం కారేపల్లిలోని సెర్ప్ (ఐకేపీ) కార్యాలయంలో ఐకేపీ, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా డీఆర్డీవో మాట్లాడుతూ మహిళ శక్తిలో భాగంగా స్వయసహాయ మహిళలతో కాటిల్, పౌల్ట్రీ షెడ్స్ స్థాపింపచేసి సంఘాల ఆర్ధికాభివృద్ధికి కృషి చేయాలన్నారు. మహిళ సంఘాలకు బ్యాంకు రుణాలు ఇప్పించి వాటిని సద్వినియోగం అయ్యేలా పర్యవేక్షణ ఉండాలన్నారు. క్రమం తప్పకుండా స్వయం సహాయక సంఘాల సమావేశాలు నిర్వహించటం ద్వారా పొదుపులు, అప్పులు రివకరీ సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం స్త్రీ టీ స్టాల్ను సందర్శించి వ్యాపార వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈజీఎస్ కార్యాలయంను సందర్శించి ఆత్మీయ భరోసా వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరి బ్యాంకు, ఆధార్ నెంబర్లు సరిచూడాలని ఆదేశించారు. డీఆర్డీవో వెంట ఎంపీడీవో సూపర్నిటెండెంట్ రమేష్, ఏపీఎం పిడమర్తి వెంకటేశ్వర్లు, సీసీ పగడాల పుష్ప, భూక్యా చైతన్య, తుమ్మలపల్లి అనిల్, సోందు, గౌసియా తదితరులు ఉన్నారు.

# తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకల్లో పాల్గొన మండల టీం కమిటీ సభ్యులు



**రామన్నపేట, జనవరి 17 (జనంసాక్షి):** నల్గొండ- వరంగల్- ఖమ్మం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న జన్మదిన సందర్భంగా రామన్నపేట మల్లన్న టీం కమిటీ శుక్రవారం హైదరాబాదులోని క్యూ న్యూస్ ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీం మండల అధ్యక్షులు కల్లెం ఉపేందర్ మండల కమిటీ సభ్యులు కాకి శ్రీకాంత్ జిల్లా నాయకురాలు సునీత, శివ తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సై రామారావు చొరవతో యువకుడికి కృత్రిమ చెయ్యి

## కృతజ్ఞతలు తెల్పిన యువకుడి కుటుంబం

**కారేపల్లి,జనవరి17(జనంసాక్షి) :**

ప్రమాదంలో చెయ్యి కోల్పోయి అవస్థలు పడుతున్న ఆదివాసీ యువకుడికి గతంలో కారేపల్లి ఎస్సైగా పని చేసి ప్రస్తుతం టాస్క్ఫోర్స్ ఎస్సైగా పని చేస్తున్న పుష్పాల రామారావు ప్రొస్టెటిక్ హ్యాండ్(కృత్రిమ చెయ్యి) ఏర్పాటు చేయించి తన సేవాతర్పరతను చాటారు. కారేపల్లి మండలంలో టేకులగూడెంకు చెందిన గొగ్గెల మహేందర్ అనే ఆదివాసీ యువకుడు గత ఏడాది విద్యుద్ఘాతానికి గురై తన ఎడమ చేయి పోగుట్టుకున్నాడు. అప్పటినుండి ఏ పని చేయలేక ఇంటివద్దనే ఉంటున్నాడు. యువకుడు తన దినచర్యలు చేసుకోవటానికి కూడా అవస్థలు పడుతున్నాడు. బాధితులకు, పేదలకు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజామన్నలను పొందుతున్న ప్రస్తుతం టాస్క్ ఫోర్స్ లో బాధ్యతలు నిర్వహిస్తున్న ఎస్సై పుష్పాల రామారావు దృష్టికి టేకులపల్లి చెందిన గుమ్మడి సందీప్ తీసుకవచ్చారు. దీంతో స్పందించిన ఎస్సై పుష్పాల రామారావు, రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ను సంప్రదించి ఆదివాసీ యువకుడికి ఖరీదైన బ్యాటరీ సాయంతో పనిచేసే కృత్రిమ చేతిని ఈనాలి పౌండేషన్ గురువారం హైదారాబాద్లో ఆమర్చారు. బ్యాటరీ సాయం తో పని చేసి ఈ చేతితో యువకకుడు గొగ్గెల మహేందర్ సాధారణ చేయి మాదిరిగా రోజు వారి పనులను చేసుకోవచ్చు. అవసరమైనప్పుడు బ్యాటరీ ఛార్జింగ్ చేయాల్సి ఉంటుంది. కృతమ చేతిని అమర్చటానికి అవకాశం కల్పించిన ఎస్సై పుష్పాల రామారావు, క్యాంపు కో ఆర్డినేటర్ శ్రీదేవి లకు బాధిత యువకుడు, టేకులగూడెం గ్రామస్తులు శుక్రవారం ఎస్సై పుష్పాల రామారావును కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

# రైతు భరోసా పై అధికారుల సర్వే

## ఎర్రబోడులో సర్వే ను పరిశీలించిన డీఎల్పీవో

కారేపల్లి,జనవరి17(జనంసాక్షి) :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న అత్మీయ రైతు భరోసా పై అధికారులు సర్వేను ముమ్మరం చేశారు. రైతు భరోసాలో సాగుచేయని భూముల వివరాలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారు. శుక్రవారం కారేపల్లి మండలంలో ఎర్రబోడులో రైతు భరోసా సర్వేను డీఎల్పీవో రాంబాబు పరిశీలించారు. గ్రామకార్యదర్శిని సర్వే వివరాలను అడిగి తెలుసుకున్నారు. సర్వేను పకడ్బంధిగా నిర్వహించాలని ఆదేశించారు. డీఎల్పీవో వెంట తహసీల్దార్ సంపత్కుమార్, ఎంపీడీవో సురేంధర్లు ఉన్నారు.



# గ్రామాల అభివృద్ధితోనే దేశాభివృద్ధి

## రాజకీయాలకతీతంగా ప్రజా పాలన

### మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మాడ్గులపల్లి జనవరి 17 (జనంసాక్షి):

గ్రామాలఅభివృద్ధితోనేదేశాభివృద్ధిసాధ్యమవుతుందని, జాతిపిత మహాత్మా గాంధీ కలలు కన్న గ్రామస్వరాజ్యాన్ని సాధించేందుకు తెలంగాణ ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి నాయకత్వం లోని కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి -బిఎల్ ఆర్ అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని మాడ్గులపల్లి మండలంలోని 13 గ్రామ పంచాయతీలలో మనఊరు-మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన గ్రామ సభలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రజలందరూ ఐక్యమత్యంగా ఉండి రాజకీయాలతీతంగా 25 మందితో కూడిన గ్రామాభివృద్ధి కమిటీని ఏర్పాటు చేసుకుని గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందించేందుకు కృషి చేయాలన్నారు. మిర్యాలగూడలో ఎలాంటి రాజకీయాలకు తావు లేకుండా గ్రామాల అభివృద్ధి ప్రజల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకువెళు తున్నట్లు తెలిపారు. తోపుచర్ల ఫిర్కా గత ప్రభుత్వలా పాలనలో వివక్షతకు గురైందని కాంగ్రెస్ ప్రజా పాలనలో తోపుచర్ల ఎత్తిపోతలపథకం పనులకు



రూ.10 కోట్లు తోపుచర్ల మంగాపురం రహదారి విస్తరణకు రూ. 6 కోట్లు,పుచ్చాకాయలగూడెం నుండి మాడ్గులపల్లి పల్లి రహదారి ఏర్పాటుకు రూ.3 కోట్లు విధులు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి మాత్రమే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకుడు గడ్డం పురుషోత్తంరెడ్డి, తాజామాజీ సర్పంచులు మంగ యాదగిరి, చింతకుంట్ల శ్రీనివాస్ రెడ్డి,నాంపల్లి శ్రీశైలం,నాయకులు ఎరెడ్ల శ్రీనివాస్ రెడ్డి, గౌని నిరంజన్, కట్టా శ్రీనివాస్ రెడ్డి, గున్ రెడ్డి లలిత నాగిరెడ్డి, వాంకుడోత్ యాదగిరి, పో రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పంచకంటి నాగిరెడ్డి,, కల్లూరి వెంకట్ రెడ్డి,, మడ్డి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ షేక్ బషీర్ కు కే.ఎల్.ఎన్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఘన సన్మానం..

కోదాడ,జనంసాక్షి:

నూతనంగా నియమించిన కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ షేక్ బషీర్ ను టి.పి.సి.సి ప్రచార కమిటీ కో ఆర్డినేటర్, కౌండిన్య గౌడ సంఘం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు,ప్రముఖ న్యాయవాది కె.ఎల్.ఎన్. ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానిచారు.ఈ సందర్భంగా కె.ఎల్.ఎన్ మాట్లాడుతూ ప్రజా బలం ఉన్న కార్మిక నాయకుడు బషీర్ కు మార్కెట్ కమిటీ వైస్ చెర్మన్ పదవి ఇచ్చినందుకు రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి,కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి కి ధన్యవాదములు తెలిపారు.ఈ సందర్భంగా షేక్ బషీర్ అన్ని వర్గాల ప్రజలకు సేవలు అందిస్తారని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్న గౌడ్, కౌండిన్య గౌడ సంఘం కార్యవర్గ సభ్యులు మొక్క రమేష్ గౌడ్,గుండు వేలాద్రి గౌడ్, యరగాని నాగ శేషు గౌడ్,కారింగుల అరవింద్ గౌడ్,కాసాని వీరబాబు గౌడ్, పుట్ట వెంకటేష్ గౌడ్,కారింగుల శ్రీనివాస్ గౌడ్,యరగాని సతీష్ కుమార్,యరగాని పవన్ కుమార్,కె.ఎల్.ఎన్ యువసేన మిత్రమండలి సభ్యులు తంగెళ్ళపల్లి లక్ష్మణ్, కాసర్ల సత్యరాజు,శీలం ధనేష్ నాయుడు, చలిగంటి ప్రసాద్,నంచర్ల జగన్నాథ చారి,బండి సత్తార్, భూమా శ్రీనివాస్, కొండూరి వీరయ్య, కావేటి రవి,సట్టు గోపాలకృష్ణ, పొనుగోటి శివ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికులకు అండగా ఉంటుంది..

### కాటమయ్య పండుగలో పాల్గొన్నమందుల సామేలు ఎమ్మెల్యే

తుంగతుర్తి, జనవరి 17, (జనం సాక్షి)

గీత కార్మికుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అందులో భాగంగానే వారి రక్షణ కోసం కాటమయ్య కవచం కిట్లు పంపిణీ చేస్తున్నామని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బండ రామారం గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవం కాటమయ్య స్వామి పండగ ఉత్సవంలో పాల్గొన్నారు . ఈ పండుగకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మాజీ ఎంపిటిసి రేగటి రవి ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే మందుల సామెల్ హాజరై నాయకులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ ప్రజలకు గౌడ కులస్తులకు కాటమయ్య పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... స్వామి వారి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని అందరూ ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నట్లు వెల్లడించారు గీత కార్మికులు తాటి చెట్టు పై నుండి ప్రమాదవశాత్తు కిందపడి మరణిస్తున్నారని అలా జరగకుండా వారి రక్షణ కోసం కాటమయ్య కవచం కిట్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ వేడుకల్లో రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్. రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ నాగరి ప్రీతం. తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి,ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డిసిఎంఎస్ డైరెక్టర్ తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రామ్ రెడ్డి సర్వోత్తమ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, నాయకులు నల్లు రామచంద్రారెడ్డి, పాల్వాయి నగేష్, దాయం ఝాన్సీ రాజిరెడ్డి, దాసరి శ్రీను, పొన్నాల సృజన్,రేగటి వెంకటేష్, కలకోట్ల మల్లేష్, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సమాజరుగ్మతలపై జనంపక్షం జనంసాక్షి

### మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మాడ్గులపల్లి జనవరి 17 (జనంసాక్షి)

సమాజంలోనిరుగ్మతలను రూపుమాపేందుకు తెలంగాణ స్వరాష్ట్ర సమరయోదపత్రిక జనం సాక్షి దినపత్రిక జనపక్షం వహించడం అభినందనీయమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం నల్లగొండ జిల్లా మాడ్గులపల్లి మండలం, తోపుచర్ల గ్రామంలో నిర్వహించిన మనఊరు-మన ఎమ్మెల్యే కార్యక్రమంలో తెలంగాణ స్వరాష్ట్ర సమరయోదపత్రిక జనంసాక్షి దినపత్రిక ముద్రించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను స్థానిక నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సమాజంలోని రుగ్మతలను రూపుమాపి ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు జన సాక్షి దినపత్రిక సామాన్య జనాల పక్షాన నిలబడాలని ఆయన కోరారు. ప్రజా సమస్యలపైరాజీలేని అక్షరపోరాటమే ధ్యేయంగా వినూత్న కథనాలను ప్రచురిస్తూ అనతికాలంలోనే పాఠకుల ప్రేమాభిమానాలను చూరాగొన్న తెలంగాణ స్వరాష్ట్ర సమరయోదపత్రిక జనంసాక్షి భవిష్యత్తులో రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి అత్యున్నత స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జనంసాక్షి దినపత్రిక యాజమాన్యానికి సిబ్బందికి విలేఖరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి..

### ఎస్ఐ క్రాంతి కుమార్



తుంగతుర్తి జనవరి 17 (జనం సాక్షి)

ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలని ఎస్సై క్రాంతి కుమార్ అన్నారు. శుక్రవారం తుంగతుర్తి మండల కేంద్రంలో రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా మెయిన్ రోడ్డుపై ప్రజలకు హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణాపాయం నుండి బయటపడవచ్చు అని ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని, వాహనదారులు అతివేగంగా వెళ్లడం ప్రమాదకరమన్నారు. అంతేకాక 18 సంవత్సరాల్లో పిల్లలు ద్విచక్ర వాహనాలు నడిపితే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఒక్కరూ లైసెన్స్ విధిగా కలిగి ఉండి హెల్మెట్ ధరించాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ భగవాన్, పోలీస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## వాస్తవాలకు అద్దం పట్టే పత్రిక జనంసాక్షి

### అనంతగిరి ఎమ్మార్వో హిమబిందు,ఏవో సతీష్

**కోదాడ,జనంసాక్షి:**

వాస్తవాలకు అద్దం పట్టే పత్రిక జనంసాక్షి పత్రిక అని అనంతగిరి ఎమ్మార్వో హిమబిందు,మండల వ్యవసాయ అధికారి ఏవో అందె సతీష్ అన్నారు.శుక్రవారం జనంసాక్షి దినపత్రిక 2025 నూతన క్యాలెండర్ ను రెవెన్యూ కార్యాలయ ఆవరణలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మార్వో హిమబిందు మాట్లాడుతూ సమాజంలో పత్రికల పాత్ర చాలా ప్రాముఖ్య మైనదని పేర్కొన్నారు.ప్రజలకు ప్రభుత్వానికి వారదులుగా జర్నలిస్టులు ఉన్నారని,ప్రజా సమస్యలను తమ దృష్టికి తీసుకు వస్తే తప్పనిసరిగా పరిష్కరిస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ శ్రీధర్, అనంతగిరి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడిమెట్ల రామకృష్ణ, రెవెన్యూ సిబ్బంది జగదీష్, వేణు తదితరులు పాల్గొన్నారు.



# ఆహార భద్రత కార్డులు అర్హులైన ప్రతి ఒక్కరికి మంజూరు చేస్తాం

## పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే జారె



చంద్రుగొండ, (అశ్వారావుపేట) జనవరి 17 ,జనం సాక్షి:
అశ్వారావుపేట మండలంలో పలు అభివృద్ధి పనులను అశ్వరావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రారంభించారు. శుక్రవారం కొత్త కావడి గుండ్ల గ్రామంలో నిర్వహిస్తున్న వాలీబాల్ టోర్నమెంట్ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఉన్న యువత క్రీడలపై దృష్టి సారిస్తూ అటు చదువులలోనూ రాణించాలని ఆయన సూచించారు. చెడు వ్యసనాలు, మత్తుపదార్థాలు ,మద్యపానం వంటి వాటికి దూరంగా ఉండాలని తెలిపారు. 18 సంవత్సరాలు నిండని మైనర్ లకు ద్విచక్ర వాహనాలు తల్లిదండ్రులు కొనివ్వకుండా తమ పిల్లలకు అవగాహన కల్పించాలన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం లో భూమిలేని కుటుంబాలకు 12 వేల రూపాయలు ,రైతు భరోసా పథకం కింద వ్యవసాయ భూములకు పెట్టుబడి సహాయం కింద ఎకరానికి సంవత్సరానికి ?12,000 ,ఆహార భద్రత కార్డులు అర్హులైన ప్రతి ఒక్కరికి మంజూరు చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు అర్హులైన ప్రతి ఒక్కరికి నాలుగు సంవత్సరాల లో విడతల వారీగా ఒక్కొక్క ఇంటి నిర్మాణానికి 25 లక్షలతో నిర్మించే కార్యక్రమాన్ని ఇప్పటికే ప్రారంభించామని తెలిపారు. కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అందజేస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలని తెలిపారు. అనంతరం కోహి రంగాపురం గ్రామంలో పది లక్షలతో నూతనంగా నిర్మించబోయే బ్రిడ్జి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలో ఐదు లక్షలతో నిర్మించే కల్వర్టు పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు మూడు పంచాయతీలకు ఎంఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ అరవై లక్షలతో నిర్మించిన నూతన పంచాయతీ భవనాలను ప్రారంభించారు. అనంతరం మండలంలో అనారోగ్యంతో బాధపడుతున్న వారికి సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, కార్యకర్తలు ,అభిమానులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగంలో రైతులు ఎదుర్కొంటున్న సంక్షోభం పరిష్కరించాలి



కల్లూరు జనవరి 17(జనంసాక్షి)
వ్యవసాయ రంగంలో రైతులు ఎదుర్కొంటున్న సంక్షోభాన్ని పరిష్కరించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేనీ రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం కల్లూరు పట్టణంలో గల సీపీఎం పార్టీ కార్యాలయంలో తన్నీరు క్రిష్ణార్జునరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గం సభ్యులు మాదినేని రమేష్ ,మాచర్ల భారతి, మాట్లాడారు. చట్ట బద్ధమైన గిట్టుబాటు ధర డిమాండ్ చేస్తూ 52 రోజులుగా నిరాహారదీక్ష చేస్తున్న రైతు నేత జగ్గత్ సింగ్ దల్లేవాల్ ప్రాణాలకు ముప్పు ఏర్పడితే అందుకు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలమూలంగా రైతులు సంక్షోభంలో ఉన్నారని,గత ఢిల్లీ రైతు ఉద్యమం సమయంలో ప్రధాని నరేంద్ర మోడీ స్వయంగా నల్ల చట్టాలను రద్దు చేసి రైతులకు చట్ట బద్ధ మైన గిట్టుబాటు ధరలు కల్పిస్తామని హామీ ఇచ్చారని కానీ నేటికి అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నూతన వ్యవసాయ మార్కెట్ విధాన పత్రంలో ప్రయివేటు వ్యవసాయ మార్కెట్ లకు అనుమతి ఇవ్వడం ద్వారా ప్రభుత్వ వ్యవసాయ మార్కెట్లు దివాళా తీసే ప్రమాదం ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా గ్రామాల్లో రైతులు ఆందోళనలు చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్య క్రమంలో డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి,మండల కార్యదర్శి మాదల వెంకటేశ్వరరావు,డివిజన్ కమిటీ సభ్యులు దోమతొట్టి పుల్లయ్య ,తిగుళ్ళ బాబు,మనుమంటి వెంకటి తదితరులు పాల్గొన్నారు.

# డాన్సర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గా సంగెపు గోపి



కల్లూరు జనవరి 17 (జనం సాక్షి)
కల్లూరు మండల డాన్సర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడుగా కల్లూరు శాంతినగర్ కు చెందిన సంగెపు గోపిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా డాన్సర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో జరిగిన డాన్సర్స్ అసోసియేషన్ యూనియన్ సమావేశంలో నూతన కమిటీని ఎంపిక చేయడం జరిగింది.కల్లూరు మండల డాన్సర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా సంగెపు గోపి,ప్రధాన కార్యదర్శిగా నల్లగట్ల ఆర్కే, ట్రెజరరీగా మాతిపోగు రమేష్, ప్రచార కార్యదర్శిగా మేడి నాగబాబు, కార్యవర్గ సభ్యులుగా ఖమ్మంపాటి చందు, సాయి, అభయ్ రాజేష్ తదితరులు ఎన్నికయ్యారు. శుక్రవారం కల్లూరు లో సంగెపు గోపి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి డాన్సర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా అవకాశం కల్పించిన అసోసియేషన్ జిల్లా బాధ్యులకు ,రాష్ట్ర బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో డాన్స్ అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంప్లాయిమెంట్ జిల్లా అధికారి విజేత, డాన్సర్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ సభ్యులు శ్యాం మాస్టర్, రాయల నాగరాజు మాస్టర్, దాసరి చంటి మాస్టర్, భవాని శంకర్ మాస్టర్,వినయ్ మాస్టర్, బస్ మాస్టర్, గణేష్ మాస్టర్, ఈసీ ఆర్గనైజేర్ ఫైళ్ల సాయి శ్రీనివాస్ తరితరులు పాల్గొన్నారు.



# ఇనుకుర్తి ప్రణీత్ కి ఘనసన్మానం

ములకలపల్లి, జనవరి 17 జనంసాక్షి :
ములకలపల్లికి చెందిన ప్రెస్ క్లబ్ సభ్యులు, పాత్రికేయుడు రామాచారి కుమారుడు ఇనుకుర్తి ప్రణీత్ ఇటీవల సైన్స్ఫేర్లో జాతీయస్థాయికి ఎంపిక అయ్యాడు. ఆ విద్యార్థి ప్రణీత్ను మరింత ప్రోత్సహించేందుకు ములకలపల్లి ప్రెస్ క్లబ్ కార్యాలయంలో అధ్యక్షుడు పోతుగంటి క్రాంతి ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ సభ్యులతో కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. సైన్స్ఫెయిర్తో పాటు ఇతర అంశాల్లో కూడా మున్ముందు విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు ముదిగొండ శ్రీను, పువ్వాళ్ల శ్రీనివాసరావు, ఇనుకుర్తి రామాచారి, అడపా సురేష్, శివ, రాము, సునీల్, బషీర్, ఈశ్వర్, గరికే యాదగిరి, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

### సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక

# పారదర్శకంగా జరగాలి

## సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు డిమాండ్



ములకలపల్లి, జనవరి 17 జనంసాక్షి :
రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ఎంపిక పారదర్శకంగా రాజకీయాలకు అతీతంగా జరగాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో జరిగిన మండల కార్యదర్శి వర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.. ప్రభుత్వ సంక్షేమ పథకాలల్లో ఎలాంటి అవకతవకలు జరగకుండా పేదలకు సంక్షేమ ఫలాలు అందించాలని డిమాండ్ చేశారు.లబ్ధిదారుల ఎంపిక లో జాబ్ కార్డులు, రేషన్ కార్డులు ఇతర ఇతర పూప్స్ ద్వారా ఎంపిక సరైనది కాదని అన్నారు.నిరు పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయినప్పటికి గ్రామపంచాయతీలల్లో బడ్జెట్ కేటాయించకపోవడంతో గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధికి అమడ దూరంలో ఉన్నాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం తక్షణమే ప్రత్యేక బడ్జెట్ కేటాయించి గ్రామీణ ప్రాంతాల్లో అనేక సంవత్సరాలుగా మూలుగుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.మండలంలోని ఉన్న ప్రజా సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గౌరీ నాగేశ్వరరావు, మాలోతు రావుజా, ఊకంటి రవికుమార్, నిమ్మల మధు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



చంద్రుగొండ ,జనవరి 17 (జనంసాక్షి):
అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేటు వైద్యశాలలో వైద్యం చేయించుకున్న వారికి ఆసరాగా అందిస్తున్న సీఎంఆర్ఎఫ్ చెక్కులను అశ్వరావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ ఆదేశాల మేరకు సుమారు మూడు లక్షల రూపాయల చెక్కులను మండల కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి ,భోజ్యానాయక్, దారం గోవిందరెడ్డి, నల్లమోతు వెంకటరమణ, సారేపల్లి శేఖర్, ఫజల్ భక్ష్, బుంగ శ్రీను ,బోయిన భోగి కోటేశ్వరరావు, భానోత్ రాముడు, సయ్యద్ అన్వర్, కడియాల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ నూతన కమిటీ కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక



ఖమ్మంటౌన్ (జనంసాక్షి) : టిఎన్జీవోస్ యూనియన్ ఖమ్మం జిల్లా కమిటీ అధ్యక్షులుగా గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శిగా కొణిదెన శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్, ఖమ్మం జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు ఎం. సతీష్ వ్యవహరించారు. ఈ ఎన్నికల ప్రక్రియ పర్యవేక్షకులు టీఎన్జీవోస్ కేంద్ర సంఘం అసోసియెట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, ఖమ్మం జిల్లా టిఎన్జీవో అడహక్ కమిటీ కన్వీనర్, టీఎన్జీవోస్ కేంద్ర సంఘం అసోసియెట్ అధ్యక్షులు ముత్యాల సత్యనారాయణ గౌడ్ పర్యవేక్షించారు. సింగిల్ సెట్ నామినేషన్లు రావడంతో కమిటీ ఎన్నిక ఏకగ్రీవమైందని ఎన్నికల అధికారి ప్రకటించారు. శుక్రవారం ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ కార్యాలయంలో టిఎన్జీవోస్ యూనియన్ కేంద్ర సంఘం నియమించిన పరిశీలకులు ముత్యాల సత్యనారాయణ గౌడ్, కస్తూరి వెంకట్, ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా కార్యవర్గ నూతన కమిటీ నియామక పత్ర ఉత్తర్వులు ఖమ్మం జిల్లా నాయకత్వానికి అందజేశారు. ఈ సందర్భంగా టిఎన్జీఓస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు, టిజేఏస్ చైర్మన్ మారం జగదీశ్వర్, కార్యదర్శులు ఎస్.ఎం. హుస్సేయిని ముజీబ్ లు నూతనంగా ఎన్నికైన ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ కార్యవర్గాన్ని అభినందించారు. ఉద్యోగుల సమస్యలపై పూర్తిస్థాయిలో ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ నాయకత్వం పనిచేసి సమస్యల పరిష్కారంలో జిల్లా నాయకత్వం కృషి చేయాలని పిలుపునిచ్చారు. టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా నూతన కమిటీ అసోసియేట్ అధ్యక్షులుగా కొమరగిరి దుర్గాప్రసాద్, కోశాధికారిగా వల్లపు వెంకన్న, ఉపాధ్యక్షులుగా ఎర్రా రమేష్, బానోత్ శ్రీధర్ సింగ్, సగ్గుర్తి ప్రకాష్ రావు, బదావత్ కరణ్ సింగ్, ఎస్. లలిత కుమారి, సహాయ కార్యదర్శిలుగా తాళ్లూరి శ్రీకాంత్, భూసా చంద్రశేఖర్, యాకూబ్ పాషా, ఏలూరి హరికృష్ణ, శీలం రాధికా రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పెద్దినేని రాధాకృష్ణ, పబ్లిసిటీ సెక్రటరీగా ఎర్రమల్ల శ్రీనివాసరావు, ఆఫీస్ సెక్రటరీగా టి.రవీంద్రబాబు, స్పోర్ట్స్ సెక్రటరీగా సాయి కృష్ణతో పాటు జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలకు టిఎన్జీవోస్ ఖమ్మం జిల్లా నాయకులు పొట్ట పింజర రామయ్య, గంగవరపు బాలకృష్ణ, జడ్. ఎస్.జైపాల్, వినయ్ కుమార్ సమన్వయకర్తలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీల ఉద్యోగ సంఘ రాష్ట్ర అధ్యక్షులు చిలక నరసింహారెడ్డి, వ కార్యదర్శి ఎండి ఫన్యుద్దిన్ (ముక్రమ్) పాల్గొని నూతన కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు. ఖమ్మం పట్టణ అధ్యక్ష కార్యదర్శులు రమణ యాదవ్, ఆంజనేయులు, వైరా యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు ప్రవీణ్, అనంతరాములు, కల్లూరు అధ్యక్ష కార్యదర్శులు వజయ్ పెద్ద పుల్లయ్య, సత్తుపల్లి అధ్యక్ష కార్యదర్శులు కృష్ణ చైతన్య రఘునాథపాలెం అధ్యక్ష కార్యదర్శులు వీరన్న శ్రీనివాసరావు మధిర అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస రావు రజనీకాంత్ రూరల్ అధ్యక్ష కార్యదర్శులు సైదులు లింగమూర్తి నేలకొండపల్లి అధ్యక్ష కార్యదర్శులు అవినాష్ రవి కుమార్ పాల్గొని శుభకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు పెద్దఎత్తున పాల్గొని బాణసంచా కాల్చి మిఠాయిలు పంచుకొని ఆనందోత్సవాలతో నూతన కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు. నూతనంగా ఎన్నికైన టిఎన్జీవోస్ ఖమ్మం జిల్లా కార్యవర్గానికి టీజీవో రాష్ట్ర అధ్యక్షులు, టిజెఏసి రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు, టీజీవో ఖమ్మం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు కస్తాల సత్యనారాయణ, మోదుగు వేలాద్రి, పి.ఆర్.టి.యు యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు, యూటీఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరావు, టి.పి.టి.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు నాగిరెడ్డి, ఎస్, విజయ్ ఎస్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరకొండ సైదులు, తెలంగాణ పిఆర్టియు అధ్యక్షులు కొమ్మినేని అనిల్ కుమార్ తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు జి.సూర్యప్రకాష్ రావు రెవిన్యూ అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తుంబూరు సునీల్ రెడ్డి పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రాజేష్, ఎంపీఓస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మల్లెల రవీంద్ర ప్రసాద్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు బిక్కు, డ్రైవర్ల సంఘం అధ్యక్షులు వెంకటేశ్వర్లు అంగన్వాడి టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సామినేని భవాని, ఉల్లంగి పద్మ మొదలగువారు అభినందనలు తెలిపారు.



## భద్రాచలంలో ఘనంగా జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు

- విజయవంతమైన బైక్ ర్యాలీ
- స్వచ్ఛందంగా కదిలి వచ్చిన యువతరం

**భద్రాచలం, జనవరి 17 (జనంసాక్షి):**
భద్రాచల పట్టణంలో జాతీయ రోడ్డు భద్రత ఘనంగా నిర్వహిస్తున్నారు. జనవరి 1న ప్రారంభమైన రోడ్డు భద్రత మాస ఉత్సవాలు ఈనెల 31 వరకు నిర్వహించనున్నారు. అందులో భాగంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, భద్రాచలం ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్ సూచనల మేరకు భద్రాచలం ఎంవిఐ సంఘం వెంకట పుల్లయ్య, పట్టణ సి ఐ సంజీవరావు ఆధ్వర్యంలో శుక్రవారం భద్రాచలం బ్రిడ్జి సెంటర్ నుండి బైక్ ర్యాలీని చర్ల రోడ్డు హెూండా షోరూం వరకు వెళ్లి అక్కడ నుండి మరల కూనవరం రోడ్డు సీఆర్పిఎఫ్ క్యాంపు మీదుగా తిరిగి బ్రిడ్జి రోడ్డు లోని ఫారెస్ట్ చెక్ పోస్ట్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ సెంటర్లో వాహనదారులకు ఎం వి ఐ, ఏ ఎస్ పి హెల్మెట్ ప్రాముఖ్యత గురించి వివరించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలని బైక్ నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో వెళ్లేటప్పుడు సీటు బెల్టు పెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం పట్టణ ఎస్ ఐ మధుప్రసాద్, భద్రాచలం టౌన్ ఎస్సైలు విజయలక్ష్మి, ఫైర్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ట్రాఫిక్ సిబ్బంది, టౌన్ సిబ్బంది, ఫైర్ సిబ్బంది, ఫారెస్ట్ సిబ్బంది, ఆర్టీసీ సిబ్బంది పట్టణ యువత పాల్గొన్నారు.

## త్వరలో క్యాన్సర్ నిర్ధారణ కొరకు ఉచిత వైద్య శిబిరాలు

**ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ శ్రీరాములు**



**భద్రాచలం జనవరి 17 (జనంసాక్షి):**
భద్రాచలంలో త్వరలోనే క్యాన్సర్ నిర్ధారణ ఉచిత వైద్య శిబిరాలను ప్రారంభిస్తామని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ (ఐఆర్సిఎస్) తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ శ్రీరాములు తెలిపారు. మారుతి నర్సింగ్ కాలేజ్, లయన్స్ క్లబ్ భద్రాచలం వారి అధ్వర్యంలో ఎన్నారై వాసవి అసోసియేషన్ యుఎస్ఏ సహకారంతో మారుతి నర్సింగ్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన నేత్ర శస్త్ర చికిత్స శిబిరములో శుక్రవారం వరకు ఉచితంగా 903 మందికి కంటి ఆపరరేషన్లు 'పుష్పగిరి కంటి ఆసుపత్రి' సికింద్రాబాద్ వారి సారథ్యంలో నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని కళ్ళజోళ్ళ పంపిణీ చేసి,స్వచ్ఛంద సంస్థల సేవలను కొనియాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఐఆర్ సి ఎస్ రక్తనిధి కేంద్రానికి కావలసిన ఆధునిక పరికరాలు అందజేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం డా. ఎస్.ఎల్.కాంతారావు డిస్ట్రిక్ కో ఆర్డినేటర్, ప్రోగ్రాం చైర్మన్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ వారి అనుమతితో, ఐటిడిఏ పి ఓ బి.రాహుల్ సహకారంతో నేత్ర శాస్త్ర చికిత్స శిబిరాన్ని నిర్వహించామన్నారు. మొత్తం 1200 మందికి కంటి అద్దాలు అందించేందుకు ఎంపిక చేయడం జరిగిందిని, 900 మందిని కంటి ఆపరేషన్లకు ఎంపిక చేసినట్లు తెలిపినారు.
ఈ కార్యక్రమంలో లయన్.జి. రాజారెడ్డి, లయన్ వై. సూర్య నారాయణ, జిల్లా ఆర్యవైశ్య సంఘం తాజా మాజీ అధ్యక్షులు చారుగుళ్ళ శ్రీనివాస్, డా.వై. భాను ప్రసాద్, డా. వి. కామేశ్వర రావు, జి.సంజీవరావు, రొటేరియన్ అబ్రహం, జి సుధాకర్రావు, డాక్టర్ ఆర్.నారాయణ, లయన్ పి. సీతారామిరెడ్డి, మారుతి కళాళాశాల సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు..

# లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకంగా ఉండాలి

**జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి విద్యా చందన**









**టేకులపల్లి, జనవరి 17 (జనంసాక్షి):** ఈ నెల 26న సంక్షేమ పథకాలు అమలు చేయనున్నందున లబ్ధిదారులు ఎంపికలో పారదర్శకంగా ఉండాలని (డిఆర్డిఏ) జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి విద్యా చందన స్థానిక అధికారులను ఆదేశించారు. శుక్రవారం టేకులపల్లి మండలంలోని గొల్లపల్లి, సులానగర్, ముత్యాలపాడు క్రాస్ రోడ్డు, కోయగూడెం, టేకులపల్లి గ్రామాలలో జరుగుచున్న ఇందిరమ్మ ఇండ్ల సూపర్ చెక్ సర్వే ప్రక్రియ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సర్వే, రేషన్ కార్డుల సర్వే, రైతు భరోసా సర్వే నిర్వహణలను పరిశీలించారు. కోయగుడెం గ్రామంలో పకీర అనే రైతు మునగతోటను పరిశీలించినారు. సులానగర్, ముత్యాలపాడు క్రాస్ రోడ్డు గ్రామపంచాయతీలలో మొక్కలను పెంచుతున్న నర్సరీలను, అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించారు. టేకులపల్లి మండల పరిషత్ ఉపాధి హామీ కార్యాలయాన్ని పరిశీలించి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా డేటా ఎంట్రీ ప్రక్రియను పరిశీలించినారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల సర్వే లబ్ధిదారుల సెలక్షన్స్ పారదర్శకంగా ఉండాలని అన్నారు. ఈనెల 16 నుంచి 20 వరకు క్షేత్రస్థాయిలో జరిగే లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి లోపాలు లేకుండా జాగ్రత్త వహించాలన్నారు. లబ్ధిదారుల ముసాయిదా జాబితా తయారీలో అలసత్వం వహించవద్దని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి రవీందర్రావు, ఏపీవో కాలంగి శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శులు సిద్ధాంత చిట్టి, పవిత్ర, శ్వేత, ఉపాధి హామీ సిబ్బంది తిరుపతి, భీముడు, స్వప్న, బాలాజీ, ధనలక్ష్మి, లఖన్, సాగర్, సరిత తదితరులు పాల్గొన్నారు.

# 6 గ్యారంటీలు అమలు చేయాలని గ్రామాలలో ప్రదర్శనలు

**సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ**



**టేకులపల్లి, జనవరి 17 (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం చెందిందని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ టేకులపల్లి మండల కార్యదర్శి కల్తీ వెంకటేశ్వర్లు,జిల్లా నాయకులు భూక్య హర్ష, ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ అన్నారు.ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బద్దుతండ గ్రామ పంచాయతీ పరిధిలో శుక్రవారం ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ఎన్నికలలో గెలవడం కోసం అనేక వాగ్దానాలను వరాలను ఇచ్చిన కాంగ్రెస్,వాటిని అమలు చేయడం లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. వితంతువులకు, వికలాంగులకు, మహిళలకు ఇస్తామన్నా హామీలు ఏమయ్యాయని వారు ప్రశ్నించారు. అదేవిధంగా రైతు భరోసా, రైతు రుణమాఫీ ఇంకా తదితర హామీలను అమలు చేయడంలో తాత్సారం చేస్తూ ప్రజల వ్యతిరేకతను మూట కట్టుకుంటుందని అన్నారు. తక్షణమే రైతు భరోసా, రుణమాఫీ మిగతా గ్యారెంటీల అమలును కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని నిర్వహించే ఆందోళన కార్యక్రమాలలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ టేకులపల్లి మండల అధ్యక్ష, కార్యదర్శులు గుగులోతు రామచందర్,ఎట్టి నరసింహారావు,బాలు, మాన్సింగ్,పడిత, హరీష్,దివాకర్,మున్నా తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడాలి

**ఇఫ్టు రాష్ట్ర ఉపాధ్యక్షుడు జే. సీతారామయ్య**



టేకులపల్లి,జనవరి 17 (జనంసాక్షి): కేంద్రంలోని మోడీప్రభుత్వం కార్మిక వర్గం మనుగడకు ప్రమాద కరమైన విధానాలను రూపొందిస్తుందని, ప్రభుత్వ రంగ సంస్థలను పరిశ్రమలను వనరులను కార్పొరేట్ సంస్థలకు అప్పగించేందుకు పూను కున్నదని, ఇందులో భాగమే 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లు తెచ్చారని, ఇవి కార్మిక వర్గానికి ఉరితాడు లాంటివని భారత కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు జే.సీతారా మయ్య అన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడితేనే కార్మిక వర్గానికి మనుగడ ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఐఎఫ్టియు కార్యాలయంలో ఎండి.రాసుద్దీన్ అధ్యక్షతన రెండు ఇఫ్టు ల జిల్లా కమిటీల సమావేశం జరిగింది.18న రెండు ఇఫ్టు ల విలీన సభ సందర్భంగా జరిగిన ఈ జిల్లా కమిటీల సమావేశంలో సీతారామయ్య ప్రసంగించారు. శనివారం కొత్తగూడెం క్లబ్లో రెండు ఐఎఫ్టియుల రాష్ట్రస్థాయి విలీన సభ నిర్వహించబోతున్నట్లు ఈ సభకు రెండు ఇఫ్టుల రాష్ట్ర అధ్యక్షులు అనురాధ,కృష్ణ అధ్యక్షత వహించగా ఈ సభను జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ అపర్ణ ప్రారంభ ఉపన్యాసం చేస్తారని కార్మిక వర్గానికి సంబంధించిన వివిధ అంశాలపై ఇఫ్టు జాతీయ ఉపాధ్యక్షులు బుర్గుల ప్రదీప్, ఇఫ్టు జాతీయ అధ్యక్షుడు సాదినేని వెంకటేశ్వ రరావు,ఇఫ్టు ఉపాధ్యక్షులు పి.ప్రసాద్, ఇఫ్టు జాతీయ ప్రధాన కార్యదర్శి టి. శ్రీనివాసు లు ప్రసంగిస్తారని వారు తెలిపారు. ఐఎఫ్టియు జిల్లా కమిటీ ఎన్నిక ఈ సమావేశంలో ఐఎఫ్టియు నూతన జిల్లా కమిటీని ఎన్నిక చేయడం జరిగింది. అధ్యక్షులుగా కే.సారంగ పాణి,ప్రధాన కార్య దర్శిగా జే.సీతారామయ్య, ఉపాధ్యక్షులుగా తోడేటి నాగేశ్వరరావు డి.ప్రసాద్, మిడిదొడ్డి నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శులు ఎండి.రాసుద్దీన్, ఎన్.సంజీవ్,కొండపల్లి శ్రీనివాస్,కోశాధికారిగా ఎం.మల్లికార్జున్ లు ఎన్నికయ్యారు.

### భద్రతా నియమాలు పాటిస్తే
## రోడ్డు ప్రమాదాలు శూన్యం

**సీఐ వెంకటేశ్వరరావు..**



పినపాక, జనవరి 17(జనంసాక్షి): భద్రతా నియమాలను పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించగలమని ఈ. బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం, బయ్యారం క్రాస్ రోడ్ నందు సీఐ వెంకటేశ్వరరావు, ఎస్సై రాజ్ కుమార్ ఆదేశాలతో రోడ్డు భద్రత మాసోత్సవాలు పురస్కరించుకొని ఆటో డ్రైవర్లు, వాహన డ్రైవర్లతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మల్హార్ మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు చిన్నపాటి అశ్రద్ధ వలన పెద్ద దిక్కును కోల్పోతే కుటుంబం మొత్తం రోడ్డున పడుతుంది కాబట్టి వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపేవారు సీటు బెల్టు పెట్టుకోవాలన్నారు. అతివేగం అనర్ధదాయకమని, మద్యం తాగి ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించి వాహనాలు నడుపుతున్న వాహనదారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు, వాహనదారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## క్రికెట్ విజేతలకు బహుమతులు ప్రధానం

ఆళ్లపల్లి జనవరి17( జనంసాక్షి) క్రికెట్ విజేతలకు బహుమతులు ప్రధానం శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించారు. సంక్రాంతి సందర్భంగా ఆళ్లపల్లి యూత్ ఆధ్వర్యంలో మెగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఫైనల్స్ హోరాహోరీగా జరిగిన ఈ టోర్నమెంట్ ముగిసింది. టోర్నమెంట్ లో గెలుపొందిన విజేతలకు ఎస్సై రతీష్, వ్యాపారస్తులు గౌరిశెట్టి శ్రీనివాసరావు,అబ్బు నాగేశ్వరరావు, అనుమోలా వెంకటేశ్వరరావు, బూరుగడ్డ రాములు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనరసయ్య లు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి ఆళ్లపల్లి ఈగల్స్ టీం ప్రైజ్ మనీ 20,000, షీల్డ్ గెలుచుకున్నారు, ద్వితీయ బహుమతి ఆళ్లపల్లి ఏ టీమ్ ప్రైజ్ మనీ 10000 షీల్డ్ గెలుచుకున్నారు. మొదటి బహుమతి బూర్గంపాడు మాజీ జెడ్పిటిసి బట్ట విజయ గాంధీ స్పాన్సర్ చేశారు. ద్వితీయ బహుమతి ఆళ్లపల్లి వ్యాపారస్తులు స్పాన్సర్ చేశారని మేనేజ్మెంట్ కమిటీ తెలిపారు. అనంతరం గెలుపొందిన క్రీడాకారులు ఆళ్లపల్లిలో ఊరేగింపు చేశారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు మిరియాల చింటూ, నిట్టప్రవీణ్, సత్తార్, నరేష్, నయీమ్, సంతోష్, సాగర్,ఖలీల్, తదితరులు పాల్గొన్నారు.

## ఐ ఎన్ టి యు సి సెంట్రల్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీగా భూక్య నాగేశ్వరరావు



**టేకులపల్లి, జనవరి 17 (జనంసాక్షి):** ఐఎన్టియుసి యూనియన్ కేంద్ర కమిటీలో డిప్యూటీ జనరల్ సెక్రటరీగా టేకులపల్లి మండలానికి చెందిన భూక్య నాగేశ్వరరావుకి స్థానం కల్పించారు. ఈ మేరకు కేంద్ర కమిటీ జనరల్ సెక్రెటరీ, రాష్ట్ర కనీస వేతనాలు కమిటీ బోర్డు చైర్మన్ బి జనక్ ప్రసాద్ కేంద్ర కమిటీ కార్యాలయం నుండి గురువారం నియామకపు ఉత్తర్వులను పంపించారు. సింగరేణి ఇల్లందు ఏరియా కోయగూడెం ఓపెన్ కాస్ట్ కు చెందిన భూక్య నాగేశ్వరరావు నియామకపు పట్ల పలువురు అభినందనలు తెలుపుతున్నారు. నాగేశ్వరరావు ఒక సామాన్యమైన బంజారా రైతు కుటుంబంలో జన్మించి, కోయగూడెం ఓసి లో విధులు నిర్వహిస్తూ, ఐ ఎన్ టి యు సి లో చురుకుగా వ్యవహరిస్తూ ఉద్యోగుల, కార్మికుల పలు సమస్యల పట్ల ఐ ఎన్ టి యు సి యూనియన్ లో పోరాటాలు నిర్వహిస్తూ సమస్యలు పరిష్కరించడంలో తన వంతు కృషి చేస్తూ, అంచెలంచెలుగా ఎదుగుతూ కేంద్ర కమిటీ స్థాయిలో డిప్యూటీ జనరల్ సెక్రటరీగా నియమితు లు కావడం హర్షనీయం.ఈ సందర్భంగా జనక్ ప్రసాద్ భూక్య నాగేశ్వరరావుకి ఫోన్ లో శు భాకాంక్ష లు తెలిపినట్లు నాగేశ్వరరావు తెలిపారు.ఉద్యోగస్తు ల హక్కుల కోసం,కార్మికుల శ్రేయస్సు కోసం,వారి సంక్షేమం కోసం,ఎప్పటికప్పుడు స్పందిస్తూ సమస్య ల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయాలని తెలియజేశారని పేర్కొన్నారు. తనపై ఉన్న అపార మైన నమ్మకంతో సెంట్రల్ కమిటీలో డిప్యూటీ జనరల్ సెక్రెటరీగా ఎన్నిక చేసినందుకు సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ కి, యూనియన్ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యే ఆర్థిక సాయం

**అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి ఇంటి సామగ్రి, కొంత నగదును అందించిన ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు**



భద్రాచలం జనవరి 17 (జనం సాక్షి): దుమ్ముగూడెం మండలంలోని టి.కొత్తగూడెం గ్రామానికి చెందిన కారం చెంచయ్య ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పూర్తిగా కాలిపోయి, కట్టుబట్టలతో మిగిలారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వెంకట్రావు భద్రాచలం రెడ్ క్రాస్ సొసైటీ, స్థానిక మండల నాయకుల సమన్వయంతో భాదితులకు అవసరమైన నిత్యవసర వస్తువులు,ఇంటి సామగ్రి, కొంత నగదును అందజేశారు. సాయం అందించిన ఎమ్మెల్యేని అగ్ని ప్రమాద బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎం మహాసభలు జయప్రదం చేయండి..

**మహాసభల గోడ పత్రికలు ఆవిష్కరణ..**

బూర్గంపహాడ్ జనవరి 17 (జనంసాక్షి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: – సంగారెడ్డి జిల్లాలో 25 నుంచి 28వ తేదీవరకు సీపీఎం తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శుక్రవారం సారపాక పార్టీ కార్యాలయంలో బూర్గంపహాడ్ సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మహాసభల గోడ పత్రికలు ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బత్తుల మాట్లాడుతూ రాష్ట్రంలో మూడేళ్లగా చేసిన పోరాటాల అనుభవాలు, ఎదురైన సవాళ్లను ఎదుర్కొని సమస్యలను మహాసభలో చర్చించబోతున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై మోపుతున్న భారాలు, ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడాన్ని దుయ్యబడుతూ సభలు జరుగుతాయని, ఈ మహాసభలకు జాతీయ, రాష్ట్ర నాయకులు హాజరవుతారని తెలిపారు. ఈ మహాసభలకు ప్రజలు, మేధావులు, అన్నివర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ బాధ్యులు బయ్యా రాము, పాండవుల రామనాధం, ఎస్ కె అబిదా, లక్ష్మి, మేడి ప్రభాకర్, నాగేశ్వరరావు, కణితి నాగయ్యలు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నివారణ అందరి సామాజిక బాధ్యత







◆పోలీసులు స్వాధీనం చేసుకున్న 483 కేజీల గంజాయి నిర్వీర్యం

◆ జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ అధ్వర్యంలో ప్రభుత్వ, కోర్టు ఉత్తర్వుల ప్రకారం నిర్వీర్యం

◆పర్యావరణ రక్షణ, ప్రజా ఆరోగ్యానికి హని కలగకుండా జాగ్రత్తలు తీసుకున్నాం

◆నాగర్జున సిమెంట్ ఫ్యాక్టరీ నందు గల కిల్లన్ అనే అత్యాధునిక సాధనంతో బూడిద చేశాం

◆జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్

హుజూర్ నగర్, జనవరి 17 (జనంసాక్షి):
డ్రగ్స్, గంజాయి నివారణ అందరి సామాజిక బాధ్యత అని జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ అన్నారు. 44 కేసుల్లో స్వాధీనం చేసుకున్న 1 కోటి 20 లక్షల విలువగల 483 కేజీల గంజాయినీ ప్రభుత్వ, కోర్టు ఉత్తర్వుల మేరకు జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ అధ్వర్యంలో నాగర్జున సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం, సిబ్బంది సహాయంతో ప్రభుత్వ సాక్షుల సమక్షంలో ఫ్యాక్టరీకి చెందిన 1000 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత కలిగిన కిల్లన్ అనే అత్యాధునిక సాదనంతో గంజాయిని నిర్వీర్యం చేసి బూడిద చేయడం జరిగిందని డ్రగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్ ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ తెలిపారు. ఈ ప్రక్రియకు పూర్తిస్థాయి భద్రత, రక్షణ చర్యలు తీసుకుని నిభందనలు పాటిస్తూ పర్యావరణానికి, ప్రజల ఆరోగ్యానికి హనికలగకుండ జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందన్నారు. అత్యంత భద్రత గల ప్రదేశం అయినందున ఇతరులను అనుమతించలేదు అన్నారు. ప్రజల ఆరోగ్యానికి, సామాజిక భద్రతకు భంగం కలగవద్దు అనే ఉద్దేశ్యంతో నిర్వీర్యం చేశామన్నారు. ఈ గంజాయిని జిల్లాలో గత సంవత్సర కాలంలో 15 పోలీస్ స్టేషన్ ల పరిధిలో 44 కేసుల్లో సీజ్ చేశామని తెలిపారు. డ్రగ్స్, గంజాయి వినియోగించడం వల్ల యువత భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. డ్రగ్స్ రవాణా, వినియోగం నేరం అని ఎస్పి అన్నారు. గంజాయి నివారణలో జిల్లా పోలీసు కృషి చేస్తుంది అన్నారు. డ్రగ్స్ అమ్మకం, రవాణా, వినియోగంకు సంభందించి పోలీసులకు, డయల్ 100 కు సమాచారం ఇవ్వాలన్నారు. డగ్స్, గంజాయి వియోగించే వారిని, వ్యాపారం చేసే వారిని గుర్తించి కౌన్సిలింగ్ ఇస్తున్నామన్నారు. తల్లిదండ్రులు, పిల్లల అలవాట్లను గమనిస్తూ చెడు వ్యసనాలకు లోనవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్ జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్, అధనపు నాగేశ్వరరావు, కమిటీ సభ్యులు సూర్యాపేట డివిజన్ డి.ఎస్.పి రవి, కోదాడ డివిజన్ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి, డి సి ఆర్ బి డి.ఎస్.పి మట్టయ్యు, హుజూర్ నగర్ సీఐ చరమంద రాజు, ఎస్సై యాకూబ్, పంచాయితీ సెక్రెటరీ లు ఎస్.కె సలీం, మామిడి స్వామి, ఎన్సీఎల్ ఫ్యాక్టరీ సిబ్బంది ఉన్నారు.



## రేషన్ కార్డుల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

నల్లగొండ బ్యూరో,జనవరి17,జనం సాక్షి
కొత్త రేషన్ కార్డుల జారీకై నిర్వహిస్తున్న సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర మహిళ, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి,నల్గొండ జిల్లా స్పెషల్ ఆఫీసర్ అనిత రామచంద్రన్ అన్నారు. శుక్రవారం ఆమె నల్గొండ జిల్లా, కనగల్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న రేషన్ కార్డుల సర్వేను తనిఖీ చేశారు.సర్వే బృందం చేస్తున్న సర్వే ప్రక్రియను పరిశీలిస్తూ రేషన్ కార్డులకై వచ్చిన దరఖాస్తులను,జాబితాను పరిశీలించి అర్హులను మాత్రమే రేషన్ కార్డులకు ఎంపిక చేయాలని అన్నారు. అర్హత ఉన్న పేర్లను అక్కడికక్కడే నిర్ధారించాలని ఆమె సూచించారు.రేషన్ కార్డుల సర్వే సందర్భంగా పూర్తి వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి నిర్ధారించాలని చెప్పారు.అనంతరం ఆమె అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలు, బాలింతలు,చిన్న పిల్లలకు ఇస్తున్న పౌష్టికాహారం, గుడ్లు,ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు.అంతేకాక అంగన్వాడి కేంద్రం రిజిస్టర్లు అన్నింటిని తనిఖీ చేసి ఎంతమంది గర్భిణీ స్త్రీలు ఉన్నారని, చిన్నపిల్లలు ఎంతమంది ఉన్నారని అడిగారు.పిల్లల బరువు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని,తక్కువ బరువు ఉన్న పిల్లల వివరాలను తప్పకుండా నమోదు చేయాలని,పౌష్టికాహార పంపిణీలో ఎలాంటి నిర్లక్ష్యం వహించొద్దని అంగన్వాడీ కేంద్రం టీచర్ ,ఆయాలకు సూచించారు.తహసిల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో జిల్లాకు సంబంధించి రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు,ఇందిరమ్మఇండ్లకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఆమె వెంట తహసిల్దార్ పద్మ,తదితరులు ఉన్నారు.

## ట్రాక్టర్ డ్రైవర్ మృతి



చిట్యాల జనవరి 17(జనం సాక్షి)
చిట్యాల మండలం జాతీయ రహదారిపై యంపాల వెంకటరెడ్డి (54) ట్రాక్టర్ బస్సు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందిన ఘటన శుక్రవారం నాడు చోటుచేసుకుంది పోలీసులు వివరాలు ప్రకారం బొంగొని చెరువు గ్రామానికి చెందిన మృతుడు గుండ్రంపల్లి గ్రామ శివారులో గల దొడ్ల డైరీలో ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తున్నాడు కంపెనీ పనిమీద వెళ్లి %యా05ఖణ%5278 నెంబర్ గల ట్రాక్టర్ నడుపుకుంటూ చిట్యాల నుండి గుండ్రంపల్లి దొడ్ల డైరీ కి తిరిగి వస్తుండగా మార్గమధ్యలో వెలిమినేడు గ్రామ శివారులో గల శివమ్ గార్డెన్ సమీపంలోకి రాగానే జాతీయ రహదారిపై వెనుక నుండి టీజీ ఆర్టీఎస్ ఖమ్మం డిపోకు చెందిన %ు+ 04 % 0036 గల బస్సును డ్రైవరు అతివేగంగా ఆజాగ్రత్తగ నడుపుతూ వెనుక నుండి ట్రాక్టర్ ను ఢీకొట్టడంతో ట్రాక్టర్ డ్రైవర్ మృతుడు రోడ్డుపై పడి తలకు బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మరణించాడు. మృతుడి కుమారుడు అనిల్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నకిరేకంటి ధర్మా తెలిపారు.

## జనం మెచ్చిన జనం సాక్షి

నలగొండ బ్యూరో, జనవరి 18, జనం సాక్షి
జనం మెచ్చిన జనం సాక్షి పేపర్ దినపత్రిక కాలమాన మును జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ శుక్రవారం ఆవిష్కరించారు. దినదినం అభివృద్ధి చెందుతున్న సమర యోధుల పత్రిక,అశేష జనాకర్షణ లో ముందుకెళ్తున్న జనం సాక్షి దినపత్రికకు విశేషమైన చరిత్ర ఉందని,దీనికి అనుగుణంగా అనునిత్యం ఎప్పటికప్పుడు సమాచారాన్ని చేరవేయడంలో ముందంజలో ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.ఈ క్యాలెండర్ ఆవిష్కరణలో నల్లగొండ జనం సాక్షి బృందం విలేకరులు తదితరులు పాల్గొన్నారు.





## సర్వేలను పరిశీలించిన అదనపు కలెక్టర్ గంగాధర్

రామన్నపేట, జనవరి 17 (జనంసాక్షి):
మండలంలోని సిరిపురం గ్రామంలో నూతన రేషన్ కార్డు లబ్ధిదారుల గుర్తింపు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా సర్వేను శుక్రవారం యాదాద్రి భువనగిరి అడిషనల్ కలెక్టర్ కే గంగాధర్ పరిశీలించారు. గ్రామంలో సర్వే నిర్వహిస్తున్న దరఖాస్తుదారుల పేర్లు, ఇప్పటివరకు గ్రామంలో నిర్వహించిన సర్వే వివరాలను అడిగి తెలుసుకున్నారు. పథకాల అర్హుల ఎంపిక వేగవంతంగా సరైన డేటా తో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో భూక్య యాకూబ్ నాయక్ , తహసీల్దార్ లాల్ బహుదూర్ , మండల పంచాయతీ అధికారి , ఏపీవో, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి -ఎస్ఐ ముత్తయ్య



హుజూర్ నగర్, జనవరి 17 (జనంసాక్షి): వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని హుజూర్ నగర్ ఎస్ఐ ముత్తయ్య అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఇందిరా సెంటర్లో ద్విచక్ర వాహనదారులకు రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా అవగాహన కల్పించారు. వాహనదారులు విధిగా నిబంధనలు పాటించాలని లేనిచో జరిమానాలు విధిస్తామన్నారు. వాహనదారులు ప్రయాణంలో హెల్మెట్ ధరించడంతో ప్రాణాపాయం నుంచి బయటపడచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.